ప్రజాశక్తి
బుధవారం 20 మార్చి 2024 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

జనసేనలోకి రాధా?

అవనిగడ్డ నుండి పోటీ !

ప్రజాశక్తి - అవనిగడ్డ : మాజీ ఎంఎల్‌ఎ వంగవీటి రాధాకష్ణ జనసేనలో చేరతారనే ప్రచారం సాగుతోంది. టిడిపి నుండి ఆ పార్టీలోకి వెళ్లి కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో దివిసీమలో రాజకీయాలు ఆసక్తిగా మారాయి. బిజెపి, టిడిపి, జనసేన పొత్తులో భాగంగా అవనిగడ్డ సీటును జనసేన పార్టీకి కేటాయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అనేమ మంది ఆశావాహులు జనసేన తరపున పోటీ చేయనున్నట్లు ప్రచారం చేసుకోవడంతో పాటు నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తాజాగా వంగవీటి రాధాకష్ణ తెనాలిలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్‌ను కలిసినట్లు తెలిసింది. జనసేన పార్టీ తరపున బందరు పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతున్న సిట్టింగ్ ఎంపి వల్లభనేని బాలశౌరిని కలిసి సంప్రదింపులు కూడా జరిపినట్లు తెలిసింది. బాలశౌరికి వైసిపి అధిష్టానం టికెట్ నిరాకరించడంతో ఆయన ఇటీవలే ఆ పార్టీని వీడి జనసేనలో చేరిన విషయం తెలిసిందే. బాలశౌరి ప్రమేయంతోనే అవనిగడ్డలో వంగవీటి రాధా పోటీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై స్పష్టత



రావడానికి ఇంకా కొంత సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. మొత్తం మీద రాధాకష్ణ పోటీ వార్త దివిసీమలో సంచలనంగా మారింది. మరోవైపు వైసిపి అధిష్టానం తమ అభ్యర్థులను అటుఇటు మార్చడంతో ఆ పార్టీలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అవనిగడ్డ సిట్టింగ్ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్‌బాబును ముందుగా మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించి, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును ప్రకటించింది. ఆయన వయసురీత్యా పోటీ చేయలేనని సిఎం జగన్మోహనరెడ్డిని కలిసి చెప్పడంతోపాటు తన కుమారడు సింహాద్రి చరణ్‌కు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతో అవనిగడ్డ నుండి సింహాద్రి చరణ్ అభ్యర్థి అవుతారని ప్రచారం జరిగింది. అయితే అనూహ్యంగా మచిలీపట్నం ఎంపి అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌ను, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్‌బాబును ప్రకటించింది. దీంతో వైసిపి శ్రేణుల గందరగోళానికి తెరపడింది.

ఎన్నికలకు కమాండ్ కంట్రోల్ రూమ్ : కలెక్టర్




ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు స్పష్టం చేశారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు తదితరాల అంశాలపై జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మిగతా 6లో)

మైనార్టీల ఓట్లే కీలకం

❁ మచిలీపట్నంలో అత్యధిక సార్లు గెలుపొందిన టిడిపి ❁ విజయం సాధించిన అభ్యర్థి పార్టీదే అధికారం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి



మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటి వరకు వైసిపి, టిడిపి అభ్యర్థులు ఖరారయ్యారు. వైసిపి అభ్యర్థిగా మాజీ మంత్రి, సిట్టింగ్ వైసిపి ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) తనయుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి, ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఖరారయ్యారు. ఈ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు కీలకంగా ఉన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని నాని కుటుంబానికి ఈ నియోజకవర్గంలో ఎంతో చరిత్ర ఉంది. 1983, 1989, 1994 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పేర్ని నాని తండ్రి పేర్ని కృష్ణమూర్తి పోటీ చేశారు. 1989లో ఆయన గెలుపొందారు. నేదురుమిల్లి జనార్ధనరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. 1999, 2004, 2009 ఎన్నికల్లో ఆయన కుమారుడు పేర్ని నాని కాంగ్రెస్ అభ్యర్థిగా, 2014, 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీచేశారు. 2004, 2009లో కాంగ్రెస్ నుంచి, 2019 వైసిపి నుండి మూడు సార్లు ఎంఎల్‌ఎగా గెలుపొందారు. 2019లో ఏర్పడిన వై.ఎస్.జగన్మోనరెడ్డి మంత్రివర్గంలో మూడేళ్లు మంత్రిగా పనిచేశారు. 2024 ఎన్నికల్లో నాని రాజకీయ వారసునిగా ఆయన కుమారుడు కిట్టు బరిలో నిలిచారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు తోడు, మంత్రిగా, ఎంఎల్‌ఎగా నియోజకవర్గంలో నాని చేసిన అభివృద్ధిని వైసిపి శ్రేణులు ఎక్కువగా ప్రచారం చేస్తున్నాయి. నియోజకవర్గంలో జరుగుతున్న పోర్టు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు, మెడికల్ కళాశాల నిర్మాణంతోపాటు ప్రారంభోత్సవం కూడా జరిగిపోవడం, నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పేదలకు జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ తదితర అంశాలను వైసిపి శ్రేణులు ప్రచారం చేసుకుంటున్నాయి. ఈ అంశాలు కిట్టుకు వచ్చే ఎన్నికల్లో కలిసి వస్తాయని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

ఐదు సార్లు టిడిపిదే గెలుపు

టిడిపి అవిర్భావం తర్వాత 1983–2019 మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎక్కువ సార్లు విజయం సాధించారు. తొమ్మిది సార్లు ఎన్నికలు జరగ్గా ఐదు సార్లు టిడిపి అభ్యర్థులే గెలుపొందారు. 1984లో జరిగిన ఉప ఎన్నికలోనూ టిడిపి అభ్యర్థి విజయం సాధించారు. మాజీ మంత్రి నడకుదుటి నరసింహారావు రాజకీయ వారసుడిగా ఆయన అల్లుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2009, 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. 2014 ఎన్నికల్లో గెలుపొంది చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేశారు. 2019 ఎన్నికల్లో పేర్ని నానికి గట్టి పోటీ ఇచ్చారు. 5,851 ఓట్లతో ఓటమి పాలయ్యారు. తాజాగా వైసిపి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతతోపాటు ఇళ్ల స్థలాల భూ సేకరణలో జరిగిన అవినీతి, టిడ్కో ఇళ్ల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యం తదితర అంశాలను టిడిపి శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళుతున్నాయి. దీంతోపాటు జనసేన, బిజెపిల ఓట్లు వచ్చే ఎన్నికల్లో తన గెలుపుకు దోహదం చేస్తాయని కొల్లు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేనకు 18 వేలకుపైగా ఓట్లు పోలయ్యాయి. ఈ క్రమంలోనే టిడిపి, జనసేన పొత్తు టిడిపికి కలిసి వచ్చే అంశంగా ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

కీలకంగా ముస్లిం మైనార్టీల ఓట్లు

నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల ఓట్లు 23 వేలకు పైగా ఉన్నాయి. ఇవి అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేయనున్నాయి. టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా పోటీచేయడం, తాజాగా ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్ది రోజుల ముందు సిఎఎ అమలుకు బిజెపి పూనుకోవడం వంటి అంశాలు ముస్లిములను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈనేపథ్యంలోనే కూటమి అభ్యర్థిగా ఉన్న కొల్లు రవీంద్ర మైనార్టీల ఓట్లు ఏ విధంగా సాధిస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

బందరు నుంచి గెలుపొందని అభ్యర్థులు

టిడిపి ఆవిర్భావం తర్వాత బందరు అసెంబ్లీ స్థానంలో విజయం సాధించిన పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తోంది. రాష్ట్ర ప్రజల అభిప్రాయానికి అనుగుణంగానే బందరు ప్రజలు పార్టీ అభ్యర్థులను ఎన్నుకుంటున్నారు. గెలుపొందిన అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతోంది.1983లో బి వెంటకస్వామి (టిడిపి), 1984 ఉప ఎన్నిక వడ్డి రంగారావు (టిడిపి), 1985 వడ్డి రంగారావు, 1989లో పేర్ని కృష్ణమూర్తి (కాంగ్రెస్), 1994లో అంబటి బ్రాహ్మణయ్య (టిడిపి,), 1999లో నడకుదుడి నరసింహారావు (టిడిపి), 2004, 2009లో పేర్ని వెంకట్రామయ్య (నాని), 2014లో కొల్లు రవీంద్ర, 2019లో పేర్ని నాని గెలుపొందారు.

విజయవాడ ఎంపి సీటు కోసం బాబు పట్టు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ సీటు కోసం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పట్టు పడుతున్నట్లు ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. టిడిపి, బిజెపి, జనసేన పొత్తుల్లో ఎలాగైనా టిడిపికే దక్కించుకోవడానికి చంద్రబాబు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కేశినేని నాని వైసిపిలోకి వెళ్లడంతో ఎట్టి పరిస్థితుల్లో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగుర వేయాలనే గట్టి నిర్ణయంతో చంద్రబాబు ఉన్నట్లు తెలిసింది. పొత్తుల్లో భాగంగా విజయవాడ పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి కేటాయిస్తారనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశం తెరపైకి వచ్చింది. విజయవాడ ఎంపి స్థానాన్ని బిజెపికి కేటాయించి ఉమ్మడి అభ్యర్థిగా ఎన్టీఆర్ జిల్లాకే చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరిని రంగంలోకి దింపుతారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరిగింది. ఆర్థికంగా స్థితిమంతుడు కావడంతోపాటు సొంత జిల్లా వాసి కావడంతో అన్నీ కలిసొస్తాయని భావించారు. సుజనా చౌదరి అయితే టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పని చేస్తారని, ఎలాంటి గ్రూపు తగాదాలకు తావు లేకుండా అందరినీ కలుపుకుపోతారని భావించారు. తమ పార్టీ ఆదేశిస్తే విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలోకి దిగుతానని గతంలో సుజనా చౌదరి కూడా చెప్పడంతో ఆయన నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లైంది. ఈ నేపథ్యంలో పొత్తులో బిజెపి కేటాయిస్తారని, సుజనా చౌదరినే ఉమ్మడి అభ్యర్థిగా రంగంలోకి దిగుతారని ఆ పార్టీ శ్రేణులు భావించాయి. ఆ తర్వాత ఆయన పేరుకు బదులుగా మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి పేరు తెరపైకి వచ్చింది. పురందేశ్వరి తండ్రి ఎన్టీఆర్ ఉమ్మడి కృష్ణా జిల్లా వాసికావడం, విజయవాడతో ఎన్టీఆర్‌కు ప్రత్యేక అనుబంధం ఉండటంతో విజయవాడ పార్లమెంట్ స్థానాన్ని ఆమె ఆశించినట్లు సమాచారం. ఉమ్మడి అభ్యర్థిగా పురందేశ్వరి రంగంలోకి దిగితే మూడు పార్టీల కూటమి నేతలు, కార్యకర్తలతోపాటు ఎన్టీఆర్ అభిమానులు కూడా సహకరిస్తారని, దీంతో గెలుపు సులువు అవుతుందని భావించారు. అయితే తాజాగా విజయవాడ పార్లమెంట్ స్థానం పొత్తులో టిడిపికే దక్కే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. సిట్టింగ్ ఎంపి కేశినేని నాని సోదరుడు కేశినేని చిన్నినే టిడిపి అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. టిడిపి నుంచి గెలిచిన కేశినేని నాని ఇటీవల వైసిపిలో చేరిన విషయం తెలిసిందే. ఆయనే విజయవాడ ఎంపి వైసిపి అభ్యర్థిగా ఖరారు కావడంతో చిన్నిని రంగంలో దించాలని భావిస్తున్నట్లు తెలిసింది.

ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - డెంకాడ (విజయనగరం) : విజయనగరం జిల్లా డెంకాడ మండలం జొన్నాడ సమీపంలో భూమాతా లేఅవుట్ వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామకు చెందిన షేక్ లాల్ ముజఫర్ (21) రఘు ఇంజినీరింగ్ కాలేజీలో బిటెక్ నాలుగో సంవత్సరం పూర్తి చేశాడు. కొన్ని సబ్జెక్టులు ఉండిపోవడంతో స్వగ్రామం నుంచి పదిరోజుల క్రితం విశాఖపట్నం బోయపాలెం దగ్గర ఉంటున్న తన స్నేహితుడు రూమ్‌కు వచ్చాడు. సోమవారం తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడాడు. కొన్ని సబ్జెక్టుల్లో తప్పాడని తండ్రి మందలించడంతో అదే రోజు రాత్రి తండ్రికి వాట్సాప్ కాల్ చేసి తాను ఉరివేసుకుని చనిపోతున్నానని చెప్పాడు. ఇంతలోనే మంగళవారం భూమాతా లేఅవుట్‌లో చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. మృతదేహాన్ని జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. ఎస్ఐ కృష్ణమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : బుధవారం సాయంత్రం 6.33
సహర్ : గురువారం ఉదయం 4.58

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - మైలవరం : మనస్థాపంతో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మట్టమాలే రాజు (46) మైలవరం రామకృష్ణ కాలనీలో నివాసముంటున్నాడు. రామకృష్ణ భార్య బసవమ్మ తన కొడుకు, కూతురితో కలిసి హైదరాబాదులో ఉంటోంది. చెడు వ్యసనాలకు బానిసైన రాజు భార్యతో తరచూ గొడవలు పడుతుండటంతో వారు వేర్వేరుగా ఉంటున్నారు. అప్పుడప్పుడు రాజు వాళ్ళ దగ్గరకు వెళ్లి వస్తుండేవాడు. నెలరోజుల క్రితం హైదరాబాద్‌లోని భార్య వద్దకు వెళ్ళాడు. భార్య దాచుకున్న లక్ష రూపాయలకు పైగా నగదును వారికి తెలీకుండా తీసుకొని మైలవరం వచ్చాడు. తెచ్చిన డబ్బులను దుబారాగా ఖర్చు చేశాడు. విషయం తెలుసుకున్న బసవమ్మ భర్తను మందలించింది. దీంతో మనస్థాపం చెందిన రాజు ఇంట్లోనే ఉన్న ఫ్యానుకు ఉరేసుకుని మృతిచెందాడు. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బంధువులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.


పనులు పరిశీలిస్తున్న ప్రసాద్‌బాబు

శ్మశాన వాటిక పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని క్రిస్టియన్ పేట కబేల రోడ్‌లో ఉన్న వడ్డెర్ల శ్మశాన వాటికలో రూ.25 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వడ్డెర్ల అభివృద్ధికి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో వడ్డెర శ్మశాన వాటిక అధ్వానంగా ఉండటంతో దానిని అభివృద్ధి చేయాలని వడ్డెర నాయకులు ఉదయభాను దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించి శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వడ్డెర్లలంతా ఉదయభానుకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని కౌతవారి అగ్రహారం గ్రామంలో మంగళవారం రాంకో సిమెంట్ మేనేజ్‌మెంట్ వారు సోషల్ రెస్పాన్స్‌లో (సిఎస్ఆర్) భాగంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రతి నెల జయంతిపురం, రావిరాల, కె.అగ్రహారం, బూదవాడ గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా జనరల్ చెకప్‌లను నిర్వహించి, అవసరమైన వారికి బిపి, షుగర్ వారికి ఉచితంగా మందులను, గర్భిణులకు ఐరన్ ట్యాబ్లెట్లను అందిస్తున్నామని, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలను సైతం ఉచితంగా చేస్తున్నామని డాక్టర్ యస్.ఆర్.కె.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్సు కెవి పద్మావతి, ఫార్మాసిస్ట్ కె సత్యనారాయణ, టెక్నీషియన్ రాజశేఖర్, ప్రభుత్వ ఎఎన్ఎం బి.వరలక్ష్మి, ఆశా వర్కర్ ఎం.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో రెండు తలకాయల పాము



ప్రజాశక్తి- నందిగామ : నందిగామ రామన్న పేట రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద సోమవారం రాత్రి రెండు తలకాయల పాము సంచరించింది. ఖాళీ స్థలంలో నుండి రహదారి పైకి రావటం తో దారి తెలియక డివైడర్ ఆనుకుని కొద్ది దూరం ప్రయాణించింది. రెండు తలకాయల పాముకు మార్కెట్‌లో మంచి డిమాండ్ వుంది. రెండు తలకాయ పాములో దివ్య ఐషదాలు వుండటంతో దీని విలువ లక్షలలో వుంటుందంటారు. గుర్తు తెలియని వ్యక్తులు గోనె సంచిలో వేసుకుని నందిగామ బైపాస్ రోడ్డులో బైక్‌పై పరారయ్యారు.


జగ్గయ్యపేట


గంపలగూడెం

పలు మండలాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ కవాతు నిర్వహించారు. విజయవాడ సిపి.క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు రూరల్ డిసిపి కె.శ్రీనివాసరావు, నందిగామ ఎసిపి డాక్టర్ రవి కిరణ్ సారథ్యంలో జగ్గయ్యపేట సిఐ ఎం.జానకిరామ్ పర్యవేక్షణలో రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈ కవాతు ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకునేందుకు ప్రజలలో ధైర్యాన్ని నింపే ఉద్దేశంతో పోలీసు కవాతు ప్రధాన వీధులలో నిర్వహించారు.

ప్రజాశక్తి - గంపలగూడెం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పోలీసులు కవాతు నిర్వహించారు. మంగళవారం మండలంలోని వినగడప తదితర గ్రామాల్లో స్థానిక ఎస్సై ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అవసరమైన పరిస్థితులను ప్రజలకు వివరించారు.

ఎన్నికల అధికారులతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు (83 నందిగామ అసెంబ్లీ నియోజకవర్గం) సెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి (83–నందిగామ అసెంబ్లీ నియోజకవర్గం) సెక్టార్ల అధికారి పరిధిలో గల పోలింగ్ బూత్‌లో క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ గురించి వివరించారు. సెక్టర్ అధికారులు వారి పరిధిలో గల పోలింగ్ స్టేషన్స్‌లో ఎటువంటి ఇబ్బంది జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెక్టార్ అధికారులు పోలింగ్ స్టేషన్స్‌లో కావాల్సిన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ తహశీల్దార్ వై.సరస్వతి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఇస్మాయిల్, నియోజకవర్గంలో గల 23 సెక్టార్‌ల అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రవీంద్రరావు

కోర్టు భవనాల సముదాయం ప్రారంభం



ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో నూతనంగా నిర్మించిన కోర్టు భవనాల కాంప్లెక్స్‌ను హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. కోర్టు కాంప్లెక్స్ లో నూతన సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు , అడిషనల్ జూనియర్ జడ్జి కోర్టు భవనం ప్రారంభించారు. అనంతరం నందిగామ శ్రీకరం ఫంక్షన్ హాలులో జరిగిన ప్రారంభోత్సవం సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రసంగించారు. కోర్టు భవనాలు కాంప్లెక్స్ ఒకే చోట ఉండటం వల్ల కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గ న్యాయవాదులకు కోర్టు భవనాలు కాంప్లెక్స్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కోర్టు భవనాలు కాంప్లెక్స్ నిర్మాణం కు కషి చేసిన నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జున రావును అభినందించారు. హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి ఎవి శేషసాయి, సీనియర్ న్యాయవాదులు పరస్పర గౌరవించుకోవటం ద్వారా సత్వర తీర్పులు వస్తాయని తెలిపారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన సభలో హైకోర్టు న్యాయమూర్తులు వి ఆర్ కె కప సాగర్, వి. శ్రీనివాస్, వి. గోపాల కష్ణ, కిర్మణయి మండవ, కృష్ణా జిల్లా జడ్జి అరుణ్ సారికలు ప్రసంగించారు. అనంతరం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీరజ్ సింగ్ ఠాకూర్ ను న్యాయమూర్తులు, న్యాయవాదులు సన్మానించారు. నందిగామ ఆర్‌డిఒ రవీంద్రరావు, నందిగామ మున్సిపల్ కమిషనర్ హేమమాలిని, తహశీల్దారు సరస్వతి న్యాయమూర్తులకు స్వాగతం పలికారు.

డ్రైయినేజీ పునర్నిర్మాణంలో జాప్యం

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక గాంధీ సెంటర్‌లో పూర్వకాలం నాటి డ్రెయినేజీ మరమ్మతులకు నోచుకోవడంతో వారం రోజులుగా ప్రజలకు తీరని సమస్యగా మారింది. నాటినుండి దాని పునర్నిర్మాణానికి పంచాయతీ సర్పంచ్‌తో పాటు అధికారులు శ్రమిస్తూనే ఉన్నారు. కానీ నేటికీ ఒక కొలిక్కి రాలేదు. కారణం స్థానికులే దాని పునర్నిర్మాణానికి సమస్యగా మారినట్లు తెలుస్తోంది. పంచాయతీలో సొమ్ము లేక సతమతమవుతున్న తరుణంలో ఇదో పెద్ద సమస్యగా మారింది. అందులో పురాతన కాంక్రీట్ చేయడం వల్ల దానిని తొలగించేందుకు అధిక ఖర్చు వెచ్చించి, అధునాతన పరికరాలతో తొలగించారు. ఆ స్థానంలో నాణ్యత కలిగిన తూరలు వేసి, సమస్యను తీరుస్తామంటే స్థానికులు ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది. కొందరు తూరలు వద్దు కాంక్రీట్ తో చేయాల్సిందేనని పట్టుపడుతుండగా, మా ఇంటి ముందు డ్రైనేజీని పునరుద్ధరించేందుకు పగలగొట్టవద్దని మరికొందరు పేచీలు పెడుతున్నట్లు సమాచారం. నిర్ణయం తీసుకోవాల్సిన అధికారులు ఆలోచనలో పడ్డారు. అసలు డ్రైనేజీ బ్లాక్ అయితే అధికారులకు సమాచారం ఇవ్వటమే తప్పా, ఎలా చేస్తారు? అన్నది స్థానికులకు సంబంధించిన విషయం కాదు. కానీ స్థానిక గాంధీ సెంటర్‌కు చెందిన గృహ వినియోగదారులు ఇందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నట్లుగా ఉంది. ఈ మరమ్మత్తులు మొదలుపెట్టిన నాటినుండి వారం రోజులుగా ప్రజలకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతోంది. ఇటు వాహనాలు కానీ, కనీసం కాలి నడకనైన ప్రయాణించే పరిస్థితి లేదు. అసలే కొద్ది విస్తీర్ణంతో ఉన్న ఆ సెంటర్ అస్తవ్యస్తమైన పరిస్థితుల మధ్య ఉంది. దీనిని తొలగించి, పరిశుభ్రం చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి, మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.



54 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - మైలవరం : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంగళవారం జరిగిన హిందీ పరీక్షకు 54 మంది గైర్హాజరైనట్లు ఎంఇఒ బాలు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 1103 మందికి 28, ప్రైవేట్ విద్యార్థులు 32 మందికి 26 మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు.



మహిళ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మండలంలోని దాములూరులో మంగళవారం మహిళ మృతదేహం కలకలం రేపింది. దాములూరు గ్రామ శివారులోని డొంక రోడ్డులో పొలాల పక్కన ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. ఈ మేరకు వారు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతురాలి వయసు 45 నుండి 50 సంవత్సరాలుంటుందని అంచనా వేశారు. ఎరుపు రంగు జాకెట్టు, గోధుమ రంగు డిజైన్ కలిగిన చీర ధరించినట్లు సుమారు 5.5 అడుగుల ఎత్తు ఉన్నట్లుగా తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ సిఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.



బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుండి 28వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను మంగళవారం తిరువూరు ఆర్‌డిఒ కొత్త మాధవి పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో వివిధ అవసరాల నిమిత్తం ఇటువంటి చర్యలు చేపట్టాలో ఆలయ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. సదరు అంశాలపై త్వరితగతిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ డి.రేణుక, చైర్మన్ కావూరి శశిరేఖ, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. ముందుగా, శ్రీ స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివారిప్రతిమను అందజేశారు.

నేటి నుంచి శ్రీ లక్ష్మీ జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం మాగల్లు గ్రామంలోని శ్రీ వైకుంఠ నారాయణ పుణ్యక్షేత్రంలో బుధవారం నుండి ఆరు రోజులపాటు శ్రీ లక్ష్మీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఎఎస్ఎన్‌సి సేవా ట్రస్టు సభ్యులు తెలిపారు. బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సుప్రభాత తోమాల సేవలు సహస్రనామార్చన ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు, నరసింహ స్వామి దివ్య కళ్యాణం ఉంటాయని సభ్యులు తెలిపారు.

ఆర్‌టిసి ఆదాయం పెంపునకు చర్యలు

ఎమ్‌డి ద్వారక తిరుమలరావు



ప్రయాణికులతో మాట్లాడుతున్న ఎండి తిరుమలరావు

ప్రజాశక్తి-గన్నవరం: ఆర్‌టిసి డిపోల ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని ఆ సంస్థ ఎండి సిహెచ్ ద్వారక తిరుమలరావు అన్నారు. గన్నవరం ఆర్టీసీ డిపోను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. డిపో మొత్తానికి సంబంధించి మ్యాప్‌ను పరిశీలించారు. విద్యార్థులు యోగా క్షేమాలు తెలుసుకుని ఆర్టీసీ సర్వీస్ ఎలా ఉంది? సమయానికి బస్సులు వస్తున్నాయో లేదా అని ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ డిపోలలోని ఖాళీ స్థలాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టీసీకి ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. పదిహేనేళ్ల లీజుపై స్పందన రాలేదని, దానిలో కొన్ని మార్పులు చేశామన్నారు. కొత్తగా 2,500 బస్సులు వస్తున్నాయని, వాటిలో వెయ్యి ఎలక్ట్రికల్, 1500 డీజిల్ బస్సులు ఉన్నాయన్నారు. సాధ్యమైనంత త్వరలో ప్రారంభిస్తామన్నారు. కొత్త బస్సుల స్థానంలో ఎక్స్‌ప్రెస్లు ఉంటే వాటిని పల్లె వెలుగుకు కన్వర్ట్ చేసి గ్రామీణ ప్రాంతాలకు నడుపుతామన్నారు. కొత్త బస్సులను దూర ప్రాంతాలకు, ముఖ్యమైన ప్రదేశాలకు తిప్పుతామని చెప్పారు. కాకినాడ, రాజమండ్రి ప్రాంతాల నుంచి అయోధ్య, వారణాసికి కూడా బస్సులు వెళుతున్నాయన్నారు. రాయలసీమ నుంచి అరుణాచలానికి ఎక్కువ సర్వీసులు తిరుగుతున్నాయని చెప్పారు. ఆర్‌టిసి ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వడంతో పాటు పిఎఫ్‌కి దరఖాస్తు చేసిన వెంటనే నగదు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడీ కె.గోపీనాధరెడ్డి, డీపీటీవో ఎ.వాణిశ్రీ, డిప్యూటీ సీఎంఈ నీలిమ, ఈఈ రాజశేఖర్, డిఎం.పి.శివాజీ, సీఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే కరపత్రాలు, పోస్టర్లు ముద్రణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 127ఎ ప్రకారం ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణకు ఎన్నికల సంఘం కొన్ని పరిమితులు విధించిందని, వాటిని కచ్చితంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి మెటీరియల్‌పై ప్రింటర్, పబ్లిషర్ అడ్రస్సుతో పాటు ప్రతుల సంఖ్య తప్పనిసరిగా ముద్రించాలని కలెక్టర్ అన్నారు. వ్యక్తిగత విమర్శలు, దూషణలతో కూడిన, కుల మత ప్రాంత విభేదాలు సృష్టించే కంటెంట్ ముద్రించకూడదని ప్రింటర్లకు కలెక్టర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఆరు నెలల జైలు శిక్ష, రెండు వేల రూపాయల జరిమాన విధించవచ్చన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ అభ్యర్థుల ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, హోర్డింగ్స్, ఫ్లెక్స్, స్టిక్కర్స్ ముద్రణ చేసిన వివరాలు మూడు రోజుల్లో ఎన్నికల అధికారులకు సమర్పించాలన్నారు.

200 మందికి అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్

స్థానిక అభయాంజనేయ స్వామి దేవస్థానంలో 200 మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం కావడంతో తెల్లవారుజాము నుండి యాత్రికులు అత్యధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు స్వామివారి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణకి రేమల్లె గ్రామానికి చెందిన దాత మూల్పూరి రాజేంద్రప్రసాద్ జ్ఞాపకార్థం వారి కుమారుడు సహకరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నేర్సు భూషణం, ఈవో కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భద్రతా వైఫల్యంపై విచారించాలి : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ప్రధాని మోడీ హాజరైన చిలకలూరిపేట ప్రజా గళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ టిడిపి నాయకులు ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరిపేట సభ ద్వారా తెలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, లకనం నాగాంజనేయులు, బండి రాఘవ, ఎలవర్తి చిన్న, రేపల్లె మాధవరావు, పులిగడ్డ నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు: మండలంలోని పోలవరం గ్రామంలో మంగళవారం పెడన నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ సతీమణి కాగిత శిరీష ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతన స్వామి, కోలపల్లి రజిని, గోపి నాగబాబు, కారుపర్తి రత్నం, మల్లి, పిచ్చుక విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్‌టిఆర్ జిల్లా, తిరువూరు మండలం, ఆంజనేయపురం కాపురస్తురాలు షేక్ (లేటు) మైబు సుభాని గారి భార్య షేక్ అమీనాబీ అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నా తల్లిగారు అయిన షేక్ దర్గాబి భర్త ఖుదాన్‌సాహెబ్ గారికి అంజనేయపురం రెవిన్యూ గ్రామంలో ఆర్.యస్.నెం. 73/1ఎ దాఖలా య.0.59 సెంట్లు, 74/4ఎ దాఖలా య.0.66 సెంట్లు భూమి ఉన్నది. సదరు భూమిని లోగడ మా తల్లిగారు కొత్తగుండ్ల నాగేశ్వరరావు గారి వల్ల వ్రాయించుకోబడి తిరువూరు స.రి.అ.లో 1వ పుస్తకం ద.నెం. 1033/1987 గా రిజిస్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా నా తల్లిగారికి సంక్రమించియున్నది. ఇట్లుండగా సదరు దస్తావేజు నెం. 1033/1987ని ఫొటోస్టాట్ తీయించే నిమిత్తం ది. 10-3-2024 తీసుకొని వెళుచుండగా మార్గమధ్యలో సదరు ఒరిజినల్ దస్తావేజు ఎచ్చటనో పోయినది. నేను వెంటనే చుట్టుపక్కల విచారించిననూ ప్రయోజనము కనిపించియుండలేదు. సదరు దస్తావేజు ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు ఇవ్వగలరు.

తేది : 19-3-2024

షేక్ అమీనాబీ
9393671617

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ పిరమిల్ కాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, కృష్ణాజిల్లా, మచిలీపట్నం, మచిలీపట్నం మండలం, పెదకర్రగ్రహారం, బాబా నగర్ కాలనీ, డోర్. నెం. 2-91, మచిలీపట్నం కాపురస్తులు శొంఠి వీర రాఘవులు గారి కుమారుడు నాగరాజు గారు, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కామందులైన ఎన్.టి.ఆర్.జిల్లా, లబ్బీపేట, పైడయ్య వీధి, డోర్.నెం. 9-8-1, విజయవాడ లేటు వెంకట సుబ్బరామశాస్త్రి కుమారులు అయిన 1) సచ్చిదానంద శర్మ మరియు వెంకట నాగ ప్రసాద్ గారు, ఈ దిగువ షెడ్యూలు ఆస్తి వారు వారి తల్లి గారు కలసి కుటుంబ ఆస్తులను ది.04.12.2023వ తేదీన (డాక్యుమెంటు నెం. 16954/2) విభజన దస్తావేజు చేసుకొన్నారని, తద్వారా ఎ-షెడ్యూలు ఆస్తి చ.గ. 81.75 మొదటి విక్రయ దారునికి బి షెడ్యూలు ఆస్తిరెండవ విక్రయ దారునకు 81.75 చ.గ లు పొందియున్నారని, సదరు ఎ & బి ఆస్తులను ఏకఖండముగా 163.5 చ.గ. లను అమ్మదలచి కొనుగోలుదారుడైన శొంఠి నాగరాజు గారితో విక్రయ ఎగ్రిమెంటు ఖరారుపడినారని, సదరు శొంఠి నాగరాజు గారి కొంత ప్రతిఫలము చెల్లించి యింకనూ చెల్లించవలసిన ప్రతిఫలము కొరకు నా క్లయింట్ నుంచి హౌసింగ్ లోను కొరకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని శొంఠి నాగరాజు గారు తనఖా చేసి ఋణ సౌకర్యం పొందబోవుచున్నారు. కావున సదరు క్రయం గురించి గాని, తనఖా గురించి, ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు గాని, హామీలు గాని, ఎటాచ్మెంటు గాని, జప్తులు గాని, ఆక్షేపణలు గాని యున్న యెడల ఈ నోటీసు తేది లగాయితు 7 దినముల లోపల, రిజిష్టరు పోస్టు ద్వారా నాకు గాని, నా క్లయింట్‌కు గాని, తగిన ఆధారముతో తెలియచేయువలెను. అటు పై గడువు తరువాత వచ్చి ఆక్షేపణలు, నా క్లయింటును బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు:

ఆస్తి వివరం: యన్.టి.ఆర్.జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, విజయవాడ, లబ్బీపేట, కొత్త మాధవరావు వీధిలోని ఆస్తికి మున్సిపల్ వార్డు నెం.17, రెవిన్యూ వార్డు నెం. 10, బ్లాకు నెం. 19, యన్.టి.యస్.నెం.456, డోర్. నెం. 39-8-46 రు, మున్సిపల్ అసిస్మెంటు నెం.1073106688 దాఖలా చ.గ. 163-5 లు లేక చ.మీ.136-68 ర్లు స్థిరాస్తి నివేశన స్థలము అందు గల ఆర్‌సిసి డాబా యింటి భాగముకు హద్దులు: తూర్పు : బుద్దా నాగేశ్వరరావు గారి స్థలం, దక్షిణం : కొత్త మాధవరావు వీధి అనే మున్సిపల్ రోడ్డు, పడమర : రంగారావు గారి ఆస్తి, ఉత్తరం : మాలంపాటి శ్రీ విష్ణు ప్రసాద్ మరియు మాలంపాటి శ్రీ సూర్య ప్రసాద్ గార్ల ఆస్తి. ఈ హద్దుల మధ్య చ.గ. 163-5 లు లేక చ.మీ. 136-68 లు స్థిరాస్తి నివేశన స్తలము అందు గల ఆర్ సి సి డాబా యింటి భాగము, సదరు ఆస్తి యందు యావత్తు యీజ్‌మెంటు హక్కులతో సహా.

విజయవాడ
తేది: 15-03-2024

ఆకుల వి భాస్కరరావు, బి.కామ్., బి.యల్.
అడ్వకేట్, సెల్: 9848678123
డోర్ నెం.12-2-259, బి.ఆర్.పి.రోడ్డు,
విజయవాడ-520001.

గ్రామపంచాయతీ కార్యాలయం, దేవరపల్లి

టెండర్ ప్రకటన

కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, దేవరపల్లి గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ది:01-04-2024 నుండి ది:31-03-2025 వరకు పని చేయుటకు సీల్డు టెండర్లు ది:21-03-2024తేది మధ్యాహ్నం 3:00 గం.ల వరకు దేవరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద ఈ క్రింది సంతకం చేసిన వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3:30 గం.లకు హాజరయిన టెండర్లు సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లను స్వీకరించబడవు. వివరములు కార్యాలయము పనిచేయువేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	పోస్టుల సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	మోటారు ఆపరేటర్	3	01-04-2024 నుండి 31-03-2025	500/-
2.	స్వీపర్	3	01-04-2024 నుండి 31-03-2025	500/-
3.	ఎలక్ట్రీషియన్	1	01-04-2024 నుండి 31-03-2025	500/-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- మరీదు వెంకటేశ్వరరావు
సర్పంచ్,
గ్రామ పంచాయితీ దేవరపల్లి
తోట్లవల్లూరు మండలం.

సం/- బొమ్మసాని సుబాష్ కుమార్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ దేవరపల్లి,
తోట్లవల్లూరు మండలం.

గ్రామపంచాయతీ కార్యాలయం, హనుమంతపురం

పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.నిల్/2024 **తేది : 18-03-2024**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, హనుమంతపురం గ్రామపంచాయతీ నందు 2024-25 సం॥నకు అనగా ది.1-4-2024 నుండి 31-03-2025 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులు నిర్వర్తించుటకుగాను ది. 27-3-2024 బుధవారం ఉదయం 11 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను 12-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ఇద్దరు (2)	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి లైట్లు నిర్వహణకు ఒకరు (1)	"	"
3.	స్వీపర్ (1)	"	"

గమనిక :- గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- ఎం.విజయదుర్గ,
పంచాయతీ కార్యదర్శి,
హనుమంతపురం గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, ఐనంపూడి

పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.నిల్/2024 **తేది : 18-03-2024**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, ఐనంపూడి గ్రామపంచాయతీ నందు 2024-25 సం॥నకు అనగా ది.1-4-2024 నుండి 31-03-2025 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులు నిర్వర్తించుటకుగాను ది. 27-3-2024 బుధవారం మధ్యాహ్నం 2 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను 3.00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ఒకరు(1)	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి లైట్లు నిర్వహణకు ఒకరు (1)	"	"
3.	స్వీపర్ (1)	"	"

గమనిక :- గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- ఎం.విజయదుర్గ,
పంచాయతీ కార్యదర్శి,
ఐనంపూడి గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, శ్రీరంగపురం

పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.నిల్/2024 **తేది : 18-03-2024**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, శ్రీరంగపురం గ్రామపంచాయతీ నందు 2024-25 సం॥నకు అనగా ది.1-4-2024 నుండి 31-03-2025 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులు నిర్వర్తించుటకుగాను ది. 26-3-2024 మంగళవారం మధ్యాహ్నం 2 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను 03.00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ఒకరు(1)	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి లైట్లు నిర్వహణకు ఒకరు (1)	"	"
3.	స్వీపర్ (1)	"	"

గమనిక :- గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- ఎం.విజయదుర్గ,
పంచాయతీ కార్యదర్శి,
శ్రీరంగపురం గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతి కార్యాలయము, లంకపల్లి

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2024 **తేది:18-3-2024**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, లంకపల్లి గ్రామపంచాయతి నందు 2024-2025 సం॥మునకు అనగా ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహించుటకు గాను ది. 26-03-2024న మంగళవారం ఉదయం గం. 11.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను గం. 12.00 లకు టెండరుదారుల సమక్షంల్లో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ఇద్దరు (2)	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధిలైట్లు నిర్వహణకు ఒకరు (1)	"	"
3.	స్వీపర్ ఒకరు (1)	"	"

నోట్ : 1) గతంలో ఈ పంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.

(సం) ఎం.విజయదుర్గ
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, లంకపల్లి.

హక్కుల కోసం పోరాడే

సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : కార్మిక నేతలను, కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలని, అసెంబ్లీలో కార్మిక, ప్రజావాణి వినిపించేందుకు కార్మిక నేతలను, కమ్యూనిస్టులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. విజయవాడ బాలోత్సవ భవన్, రైల్వే స్టేషన్ వద్ద వేర్వేరుగా ఆటో కార్మికులతో మంగళవారం సభలు, సమావేశాలు నిర్వహించారు. విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాబూరావు మాట్లాడుతూ... సామాన్యులకు, కార్మికులకు అండగా నిలిచే సిపిఎం పోటీ చేస్తున్న విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఆటో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, బంధువులందరూ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఎం, కమ్యూనిస్టుల విజయం కార్మిక విజయం, సామాన్యుల విజయం అని అన్నారు. భూకబ్జాలు, దోపిడీ చేసి సంపాదించిన కోట్లాది రూపాయలతో ఓట్లు కొనుగోలు చేసి వైసిపి, టిడిపిలు గెలవాలని చూస్తున్నాయని, ధన రాజకీయాలను నిశ్శబ్ద విప్లవంతో ఎదుర్కొందామని పేర్కొన్నారు. విజయవాడ నగరంలోని ఆటో కార్మికులపై పోలీసు, రవాణా శాఖల పెనాల్టీలు ఆపాలని కోరారు. మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో రవాణా రంగాన్ని దెబ్బతీసిందని దుయ్యబట్టారు. సిఎన్జి, పెట్రోల్, డీజిల్ రేట్లు, ఇన్సూరెన్స్ ఛార్జీలు పెంచి ఆటో కార్మికులపై మోయలేని భారాలను మోపిందని విమర్శించారు. చట్టాల్లో మార్పులు తెచ్చి ఆటో, రవాణా కార్మికులు నేరస్తుల్లా చిత్రీకరించి, భారీగా పెనాల్టీలు వేస్తున్నారు, అక్రమంగా శిక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో కార్మికులను మభ్యపరిచి, కార్మికులకు ఇచ్చింది తక్కువ, వివిధరూపాల్లో కార్మికులపై భారాలు మోపింది ఎక్కువ అని అన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ... ఆటో కార్మికుల హక్కుల కోసం పోరాడే సిపిఎం సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుందని, ఆటో కార్మికులు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆటో కార్మికుల సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. రైల్వే రంగం ప్రైవేటీకరణ ఆటో కార్మికులకు ప్రమాదంగా మారిందన్నారు. నగరంలో రోడ్లు, ఫ్లైఓవర్, అండర్ బ్రిడ్జిలు సరిగా లేక రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారాయని, ఆటో కార్మికులు బాధితులుగా మారారని అన్నారు. ఆటో, రవాణా కార్మికులను వంచించిన బిజెపి, వైసిపి ప్రభుత్వాలకు గద్దె దించండని కోరారు. ఈ సభలలో కార్మిక, సిఐటియు నేతలు కే.దుర్గారావు, రూబెన్, భాస్కరరావు, రాఘవ, పైడిరాజు, వెంకన్న, చిరంజీవి, గంగాధర్ వెంకటేశ్వరరావు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆటో కార్మికుల నుద్దేశించి మాట్లాడుతున్న బాబూరావు


ఆత్మీయ సమావేశంలో ఐక్యత చాటుతున్న పలువురు నాయకులు

మహేష్‌కు సీటివ్వాలని డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తప్పక పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ సీట్లు పోతిన మహేష్‌కి కేటాయించాలని జనసేన నాయకులు, వీరమహిళలు కోరారు. మంగళవారం ఈ మేరకు అమ్మవారి ఆలయ ఘాట్ రోడ్ కింద కామాక్షి అమ్మవారి దేవాలయం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు. జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో నియోజకవర్గ అంతర్గత సమావేశం ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ నిర్వహించారు. రాజధాని ప్రాంతంలో పార్టీ ఉనికి కోసం సీటు తనకు కేటాయించాలని ఆయన కోరారు. దిగువ శ్రేణి నాయకుల భవిష్యత్తు కోసమేనని, రాజధాని విజయవాడ నగరంలో గానీ, సెంట్రల్ ఆంధ్రలో గాని జనసేన పార్టీ ఉనికి బలంగా ఉండాలన్న ఉద్దేశంతోనే సీటు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు పోతినకు తప్పకుండా సీటు కేటాయించాలని నాయకులు తీర్మానం చేశారు.

మహేష్‌కు మద్దతుగా పశ్చిమ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం

రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీటును జనసేన నాయకులు పోతిన మహేష్‌కు కేటాయించాలని మంగళవారం రాత్రి చిట్టినగర్‌లోని అమ్మవారి కళ్యాణమండపంలో జరిగిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చివరలో పాల్గొన్న పోతిన మహేష్ మా ట్లాడుతూ తన పట్ల అభిమానం చూపిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జనసేనకుచెందిన నగరాలకులస్తులు పాల్గొన్న



దుర్గగుడిలో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి, దుర్గమ్మ దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు మంగళవారం పరిశీలించారు. ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా సదరు పనుల కాంట్రాక్టర్ వారితో పనుల గురించి చర్చించి, సదరు పనులు త్వరిత గతిన పూర్తి చేయవలసిందిగా కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి- నందిగామ : తెలంగాణ నుండి ఆంధ్రాకు బైక్‌పై అక్రమ మద్యం తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు ఎసిపి రవి కిరణ్ సిఐ హనీష్ ఆధ్వర్యంలో ఎస్ఐలు దుర్గామహేశ్వరరావు, పండు దొర తమ సిబ్బందితో సోమవారం రాత్రి మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఒక వ్యక్తితో పాటు ద్విచక్ర వాహనం ద్వారా 75 మద్యం బాటిల్స్ క్వార్టర్స్, తెలంగాణ రాష్ట్ర మద్యం ఫుల్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ హనీష్ తెలిపారు.



విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందేలా సిహెచ్.బాబూరావు కృషి

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం పాయకాపురంలో చోటుచేసుకుంది. పాయకాపురం పెట్రోల్ బంకు ప్రాంతంలో నివాసం ఉంటున్న వి.అర్జునరావు అనే బిల్డింగ్ కార్మికుడు పైపుల రోడ్డులో ఒక బిల్డింగ్ నిర్మాణ పనులలో భాగంగా ఇసుక మోసేందుకు పనికి వెళ్ళాడు. ఇసుక మోస్తున్న సందర్భంలో ఆ బిల్డింగ్‌లో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. భవన యజమానితో మాట్లాడి బాధిత కుటుంబానికి రూ.5.25లక్షలు నష్టపరిహారం ఇచ్చేందుకు మాట్లాడారు. బాబూరావు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఇటీవల కాలంలో అనేక మరణాలు సంభవించాయని సంక్షేమ బోర్డు నిధిని ఎత్తివేయడంతో కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అర్జునరావు అంత్యక్రియల్లో బాబూరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు క్రోతి దుర్గారావు, స్థానిక సిపిఎం నాయకులు, ఎన్.నాగేశ్వర రావు, ఎం.బాబూ రావు, అప్పల నాయుడు, పి.సాంబిరెడ్డి, పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.


మృతుడు అర్జునరావు (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మతిచెందాడు. స్థానికుల, ఎస్ఐ బి.అనూష కథనం ప్రకారం మూలపాడులో ట్రాక్టర్ యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వస్తున్న డిసిఎం వేగంగా ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ట్రాక్టర్ పక్కకు పడిపోగా డిసిఎం డ్రైవర్ కటింగ్‌లో ఉన్న స్తంభాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. లారీ ఓనర్ ఇట్ల రామకృష్ణారెడ్డి, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన డ్రైవర్ పేరు స్వరాజ్ కుమార్‌గా గుర్తించారు.

సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆంధ్ర- తెలంగాణ అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తిరువూరు పోలీసులు సిఐఎస్ఎఫ్ జవాన్లతో కలిసి మంగళవారం ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి ఆధారాలు అనుమతులు లేకుండా భారీ మొత్తంలో నగదు, బంగారం తరలించడం నేరమని, ఒకవేళ పట్టుబడితే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సీజ్ చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

కంప్యూటర్ రంగంలో విప్లవాత్మక అభివృద్ధి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కంప్యూటర్స్ రంగంలో విప్లవాత్మకమైన అభివృద్ధి చోటు చేసుకుందని వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) కంప్యూటర్స్ విభాగాధిపతి డాక్టర్ సి.నాగరాజు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో 'మిషన్ లెర్నింగ్ అండ్ ఐటీస్ అప్లికేషన్స్' అంశంపై సదస్సును మంగళవారం ఆ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కంప్యూటర్స్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నిత్యం మార్పులు అనివార్యమవుతున్నాయన్నారు. తదనుగుణంగా విద్యార్థులు వారివారి రంగాల్లో వస్తున్న మార్పులను, సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. కంప్యూటర్స్ రంగంలో ఆయా అంశాలను తెలుసుకోవటానికి, విశ్లేషణ చేయటానికి అనేక నూతన సాఫ్ట్‌వేర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు వారివారి రంగాల్లో వస్తున్న మార్పులను వివరించేందుకు సదస్సులను, వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విభాగాధిపతి రవీంద్ర పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నాగరాజు

పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి విస్సన్నపేట : విసన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో విసన్నపేట ఊరి చివర పొలాల్లో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను విసన్నపేట ఎస్సై జి.రామకృష్ణ, సిబ్బంది అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.9,720 ల నగదును సీజ్ చేసి 7 మోటర్ సైకిల్స్‌ను స్వాధీన పరచుకున్నారు.

వాసవీ సంస్థల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వాసవీ సంస్థలు సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని వైసిపి పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. వాసవి క్లబ్ ఆదర్శ మహిళా సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలో గల ఓ కళ్యాణ మండపంలో మంగళవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ వాసవీ సంస్థల ద్వారా అట్టడుగు వర్గాలకు చక్కని సేవలందుతున్నాయన్నారు. వాసవి ఆదర్శ మహిళ సంస్థలో మహిళలు ప్రత్యేకంగా సామాజిక సేవలకు ముందుకు రావటం అపూర్వమన్నారు. ఆదర్శ మహిళ పేరుతో విభిన్నమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగ రాష్ట్ర అధ్యక్షులు పల్లపోతు మురళీ కృష్ణ మాట్లాడుతూ మహిళాభ్యున్నతి కోసం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మండేపూడి ఛటర్జీ, క్లబ్ ప్రముఖులు ఆతుకూరి శ్రీదేవి, మువ్వల నిర్మల, శ్వేత తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆసిఫ్

సమావేశానికి తరలిన మాదిగలు

ప్రజాశక్తి విస్సన్నపేట : మాదిగల సమావేశం లక్ష్మీపురం మనోజ్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి నందిగాం సురేష్ హాజరయ్యారు. తిరువూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు పిలుపుమేరకు మండలం నుండి మాదిగలు సమావేశ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు, శాంతిభద్రతలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మంగళవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, ఇతర పోలీసు అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన క్రమంలో లైసెన్స్ పొందిన ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు కొత్తగా ఆయుధాల లైసెన్సుల జారీపై నిషేధం అమలు చేయాలన్నారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి లిక్కర్ లైసెన్సులు జారీ నిషేధం అమలు చేయాలని, మద్యం ఉత్పత్తి, సెంట్రల్ స్టాక్ పర్యవేక్షించి రోజువారి నివేదికలు సమర్పించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు మేరకు ప్రభుత్వ మద్యం విక్రయ దుకాణాలు ఉదయం 11 నుండి రాత్రి 9 గంటల వరకు, బార్ అండ్ రెస్టారెంట్స్ ఉదయం 11 నుండి రాత్రి 11 గంటల వరకు తెరిచి ఉంచే సమయాలు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ జిల్లాలో 153 మంది ఆయుధ లైసెన్స్ కలిగి ఉన్నారని, వీటిలో ఇప్పటివరకు 132 ఆయుధాలు పోలీస్ శాఖ వద్ద డిపాజిట్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో కె చంద్రశేఖరరావు పాల్గొన్నారు.



ఫిర్యాదుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పి

లావాదేవీల వివరాలు అందజేయాలి

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బ్యాంకుల్లో జరిపే లావాదేవీల వివరాలను అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రాజాబాబు బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, ఎల్డీఎం జయవర్ధన్‌తో కలిసి బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల కోసం ప్రత్యేకంగా ఒక బ్యాంకు ఖాతా తెరిచి బ్యాంకు చెక్కు పుస్తకాన్ని జారీ చేసేందుకు వారికి అన్ని విధాలా సహకరించాలన్నారు. గత రెండు నెలలుగా ఒక లక్ష రూపాయలకు మించి ఏదైనా బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ అవుతుంటే వాటి వివరాలను అందజేయాలన్నారు. ఒక బ్యాంకు ఖాతా నుండి ఎక్కువ మందికి సొమ్ము జమ అవుతుంటే ఆ వివరాలను తెలియజేయాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు బ్యాంకు లావాదేవీలు పూర్తయ్యాక దినసరి నివేదిక అందజేయాలన్నారు.

ఫిర్యాదుల పరిష్కార కేంద్రం పరిశీలన


ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ ఆవరణలోని డీఈవో కార్యాలయ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పరిష్కార కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మంగళవారం సందర్శించారు. ఎన్నికలకు సంబంధించి అందిన ఫిర్యాదులు వాటిని పరిష్కరించిన తీరు పరిశీలించారు. ఈ విభాగంలో టోల్ ఫ్రీ నెంబర్ 08672-252533, 1950 ఏర్పాటు చేయగా, సి విజిల్ ద్వారా ఇప్పటివరకు వచ్చిన ఎన్నికల ఫిర్యాదులు, ఈసీ నిబంధనల మేరకు వాటిని పరిష్కరించిన తీరు కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు హార్డ్ కాపీ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ప్రతి ఫిర్యాదుకు సంబంధించి పరిష్కరించిన ఫైలు భద్రపరచాలని కలెక్టర్ నోడల్ అధికారికి సూచించారు.

ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల తొలగింపు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-పెడన: ఎన్నికల కోడ్ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదంటూ మంగళవారం ప్రజాశక్తిలో ప్రచురితమైన 'అధికారుల అలసత్వం' కథనంపై మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య స్పందించారు. వైసిపి కార్యాలయం ముఖద్వారం వద్ద ఉన్న ఫ్లెక్సీలను, హోర్డింగులను తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో మంగళవారం ఉదయం సిబ్బంది వాటిని తొలగించారు. అంతేకాకుండా మెయిన్ రోడ్‌లోని టిడిపి, ప్రజారాజ్యం పార్టీల దిమ్మెలకు కూడా పరదలు కట్టి కనిపించకుండా మూసివేశారు. ఈ సందర్భంగా వెంకటరామయ్య మాట్లాడుతూ ఆయా పార్టీల అభిమానులు, కార్యకర్తలు ఎవరైనా ప్రైవేట్ స్థలాల్లో ఫ్లెక్సీలను, జెండాలను నిర్మించుకోవాలంటే ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు ప్రభుత్వానికి చెల్లించాల్సిన చలానా, ఫ్లెక్సీలు, జెండాలకు అయ్యే ఖర్చు సంబంధిత శాసన సభ అభ్యర్థి ఖర్చుల్లో జమవుతాయని సూచించారు.





రూ.50 వేల సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక పార్వతమ్మ తోటలోని ఆదరణ వృద్ధాశ్రమంలో ఆదివారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నందం కరుణరాజేష్ ఆర్థిక సాయం అందజేశారు. తన తన తండ్రి గోవిందశెట్టి ద్వారా ఆశ్రమ నిర్వాహకులు జంజనం రామ్మోహన్‌రావుకు రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

ఘనంగా గ్రామోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థాన దత్తత దేవస్థానం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం రెడ్డిపాలెంలో మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కానూరి సురేష్‌బాబు తెలిపారు. స్వామి వారి కళ్యాణం అనంతరం గ్రామోత్సవం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : జెసి

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్నికల ప్రవర్తన నియమావళిపై మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గన్నవరం శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి పాటించాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో రాజకీయ పార్టీల పక్షాన ఉన్న ఫ్లెక్సీలు, బోర్డులు తొలగించాలని సొంత స్థలాలలో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలంటే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. దీనికి ఆన్‌లైన్ ద్వారా ఎన్నికల కమిషన్ సువిధ యాప్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఎన్నికల్లో ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడితే సహించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నవరం నియోజకవర్గ టిడిపి పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, సిపిఎం నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 'సిద్ధం' హోర్డింగులను వెంటనే తొలగించాలన్నారు. వివిధ పోలింగ్ స్టేషన్లలో భవనాలపై ఇంకా వైసిపి రంగులు, అధికార పార్టీ స్లొగన్స్ ఉన్నాయని తెలిపారు. వైసిపి రంగులను ఇప్పటికే తొలగించామని, ఇంకా ఎక్కడైనా ఉంటే తొలగిస్తామని జెసి తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తంగిరాల శ్రీనివాసరావు (టిడిపి), నాదెండ్ల మోహన్ (బిజెపి), నీలం ప్రవీణ్ కుమార్ (వైసిపి), సుంకర వీరభద్రప్రసాద్ (కాంగ్రెస్), తహసిల్దార్ పవన్‌కుమార్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి గీతాంజలి శర్మ

కరుణకుమార్‌కు జీవనసాఫల్య పురస్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్‌కు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చర్స్ సొసైటీ నుండి జీవన సాఫల్య పురస్కారం పొందారు. ఈ సందర్భంగా జిఇసిలో మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు మాట్లాడుతూ గత 42 సంవత్సరాలలో పాలిటెక్నిక్‌లో డిమానిస్ట్రేటర్ నుండి ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ స్థాయిల్లో సేవలందిస్తూ ప్రస్తుతం జిఇసి ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న కరుణకుమార్‌కు ఎఐఎంఈఆర్ సొసైటీ నుండి జీవన సాఫల్య పురస్కారం రావడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం ధ్రువీకరణ పత్రాన్ని ఎఐఎంఈఆర్ సొసైటీ అధ్యక్షులు డి.సాయిసతీష్ కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమం అందజేశారు. అలాగే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బాబూరావు మార్కపూడి ఇన్నోవేటివ్ టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కవితకు స్టూడెంట్ మెంటార్ షిప్ అండ్ డెవలప్మెంట్ అవార్డు అందుకున్నారు.





అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం : చిన్నా

ప్రజాశక్తి-గన్నవరం: అవినీతి వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఎపి ప్రజలు నిర్ణయించుకున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ సర్వనాశనం అయిందన్నారు. వైసిపి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు అగ్రహంతో ఉన్నారని, రాష్ట్రంలోని మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారని అన్నారు. వైసిపి హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అధ్వాన్నంగా మారాయన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: అమెరికా వారి ప్రతిష్టాత్మక నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్‌కు గుడ్లవల్లేరు పాలిటెక్నిక్, జిఇసి కళాశాలల్లో ఎంపికైన విద్యార్థులకు రూ.12.50 లక్షల విలువ గల చెక్కులను పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం అందజేశారు. అమెరికా వారి నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఫార్మసీలోకి ప్రవేశం పొందిన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా అందిస్తారని, విద్యార్థి మొదటి సంవత్సరం నుంచి ఇంజనీరింగ్, ఫార్మసీ నాలుగో సంవత్సరం పూర్తయ్యే వరకు ఈ స్కాలర్షిప్ అందిస్తారని జిఇసి కళాశాల యాజమాన్య సలహాదారులు డాక్టర్ పొట్లూరి రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా జిఇసి వైస్ ప్రిన్సిపల్ డా.పి.కోదండరామారావు, నార్త్ సౌత్ ఫౌండేషన్, విజయవాడ చాప్టర్ కో ఆర్డినేటర్ లయన్ సూరపనేని వెంకటరత్నం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 47 మంది పాలిటెక్నిక్ విద్యార్థులకు, 15 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్ వై.పి.సి.ప్రసాద్, లయన్ బొప్పన మోహనరావు, విశ్రాంత బ్యాంకు మేనేజర్, లయన్ పరంధామయ్య, పాలిటెక్నిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామాంజనేయులు, ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు.

చెత్తలో జర్నలిస్టుల ఇళ్లస్థలాల దరఖాస్తులపై విచారణ : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సంబంధించిన ఫైల్‌ను చెత్త కుప్పలో వేసిన ఘటనపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. కార్యాలయంలో భద్రంగా ఉండాల్సిన ఫైల్ చెత్త కుప్పలో ఉండటంపై కొల్లు రవీంద్ర మంగళవారం సమాచార శాఖ డీడీని కలిసి వివరణ కోరారు. ఈ విషయంపై డీడీ వివరణ ఇస్తూ పది రోజుల క్రితం కార్యాలయంఓల ఫైల్ మిస్ అయిన మాట వాస్తవమేనన్నారు. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి జిల్లా కమిటీ సంతకం చేసిన తీర్మాన కాపీని చించి చెత్తబుట్టలో వేశారని, ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. ఉత్తుత్తి హామీలతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మచిలీపట్నం తహశీల్దార్ దొంగ పట్టాలు ఇస్తుంటే సమాచార శాఖ డీడీ దొంగ ప్రెస్‌నోట్లు రిలీజ్ చేసి ప్రజల్ని మోసం చేస్తున్నారన్నారు. ఇటీవల తాను దొంగ పట్టాల జారీపై తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తే విచారణాధికారైన జెసి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి విచారణ ప్రారంభించకముందే సమాచార శాఖ డీడీ తప్పుడు సమాచారంతో మీడియాకు ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విచారణకు ఆదేశం : కలెక్టర్

జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చిన కథనంపై కలెక్టర్ మంగళవారం స్పందించారు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్‌ను విచారించమని ఆదేశించామని తెలిపారు. విచారణలో బాధ్యులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇళ్ల స్థలాలకు సంబంధించిన దరఖాస్తులు ఆన్లైన్‌లో పొందుపరచి ఉంటాయని, కాబట్టి జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.



సమాచార శాఖ డీడీని వివరణ కోరుతున్న కొల్లు

ఎన్నికలకు కమాండ్ కంట్రోల్ రూమ్

(మొదటి పేజీ తరువాయి)

అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీలు వారు, పోటీ చేసే అభ్యర్థులు, ఆయా పార్టీల శ్రేణులు ఎన్నికల నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎంసిసి అమలుకు సంబంధించి 30 మంది ప్రత్యేక అధికారుల బందాలు పనిచేస్తున్నాయన్నారు. 42 ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తగిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పబ్లిక్, ప్రైవేటు స్థలాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి అనధికారిక బ్యానర్లు, పోస్టర్లు, వాల్ రైటింగ్ తదితరాలను తొలగించినట్లు చెప్పారు. కొన్నింటికి వైట్ వాష్ చేయడం, ముసుగులు వేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఎంసిసి అమలులో ఆర్‌ఒలు, ఎఆర్‌వోలకు స్పష్టమైన మార్గనిర్దేశనం చేసినట్లు చెప్పారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, గండిగుంట

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 18/2024 **ది. 18-03-2024**

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామ పంచాయతీ నందు 2023-24 ఆర్థిక సంవత్సరమునకు అనగా ది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు ఈ దిగువ షెడ్యూల్ చూపిన ప్రకారం కాంట్రాక్టు ఏజన్సీ పద్ధతిపై మంది పనివాళ్ళను సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ది. 23-3-2024 తేదీ శనివారం ఉదయం 11-30 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చును. ప్రభుత్వము వారి షరతులకు లోబడి టెండరుల దాఖలు చేయవలెను. టెండర్ల షెడ్యూల్ మరియు మిగిలిన వివరములు పంచాయతీ కార్యాలయ పనివేళలలో తెలుసుకొనవచ్చును. టెండర్లు రద్దు పరచుటకు లేదా అనుమతించుటకు పంచాయతీ కార్యదర్శికి అధికారము కలదు.

వ .నెం		పని వివరం	పనివార్ల సంఖ్య కాలపరిమితి	ధరావత్తు
1.	రోజువారి పారిశుధ్య పనులు నిర్వహణ	17+2 =19 (డ్రైవర్లు)	01-04-2024 నుండి 31-03-2025 వరకు (1 సం॥ కాలము)	రూ. 5,000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ	5		
3.	వీధిలైట్లు రిపేరు నిర్వహణ	1		
4.	పైపులైన్లు రిపేర్లు - ఫిట్టరు	1		
	మొత్తము	26 మంది		

గమనిక : 1) పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీకి సంబంధించిన అన్ని పనులు చేయుటకు పనివారు అంగీకారం తెలుపవలెను. 2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పైకము చెల్లించబడును. 3) గతంలో ఈ గ్రామపంచాయతీకి సప్లయ్ చేసిన ఏజన్సీ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 4) టెండర్లు తిరస్కరించుటకుగాని, ఆమోదించుటకుగాని పంచాయతీ కార్యదర్శికి అధికారము కలదు. 5) సంబంధిత అధికారుల నుండి అనుమతి పొందిన తదుపరి పేమెంట్ చేయబడును. 6) పారిశుధ్య కార్మికులు రోజుకి 8 గంటలు పనిచేయవలెను.

సం// గెత్తం అనుపమ
సర్పంచ్
గ్రామ పంచాయతీ, గండిగుంట

సం // జి.ఎస్.ఎస్.అంజనాదేవి
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, గండిగుంట

నగర పంచాయతీ కార్యాలయము, తిరువూరు

ఆర్.ఓ.సి. నెం. 169/2022/ఎ1 **తేది: 19-03-2024**

బహిరంగ వేలం నోటీసు

తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 2024-25 సం॥నకు కూరగాయల మార్కెట్టు షాపింగ్ కాంప్లెక్స్ మరియు సెంద్రీ మార్కెట్టులకు సంబంధించి ది.23-03-2024న సాయంత్రం 04-00 గం.లకు నగరపంచాయతీ కార్యాలయము ఆవరణలో బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వబడును. సదరు బహిరంగ వేలంలో పాల్గొనువారు ముందుగా ఈ దిగువ నుదహరించిన విధముగా గజిట్ నోటిఫికేషను షరతులకు లోబడి వేలం పాటల యందు పాల్గొనవచ్చును. మరియు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళల యందు సంబంధిత గుమస్తా నుండి తగు సమాచారం తెలుసుకొనవచ్చును.

వ.నెం.	గుత్త వివరము	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ	వేలము కాలంలో ముందుగా చెల్లించవలసిన ధరావత్తు రూ.	వేలం కాలములో ముందుగా ఉద్బు ఛార్జీలు నిమిత్తం చెల్లించవలెను.	గుత్తకాల పరిమిత్తి
1.	సంద్రీ మార్కెట్టు	2,00,000	25,000-00	-	ది.01-4-2024 నుండి ది.31-3-2025 వరకు
2.	పేట బాపనయ్య కూరగాయల మార్కెట్ (ఒక్కొక్క షాపుకు)	1,00,000	10,000-00	1000-00	ది.01-4-2024 నుండి ది.31-3-2025 వరకు

గమనిక:- వేలంపాటలో పాల్గొనదలచినవారు ముందస్తుగా రూ.100/- స్టాంపు పేపరును సమర్పించి వేలం పాటలో పాల్గొనవలెను.
వేలంపాటకు ముందుగా నిర్దేశిత సాల్వెన్సీ, ఇ.సి. బ్యాంకు అకౌంటు నకలు సంబందిత గుమస్తాకు అందజేయవలెను.

సం॥ ×××××××
కమీషనరు,
తిరువూరు నగరపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, కోలవెన్ను

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 08/2024 **తేది : 18-3-2024**

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, కోలవెన్ను గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తుల సేవలు అవసరమైయున్నందున కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు రోజువారీ వేతనం ద్వారా పనులు చేయుటకు ది. 23-3-2024న ఉదయం 10-00 గం.ల నుండి 12-00 గం.ల వరకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 02-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తి గలవారు ఈ దిగువ తెలిపిన పోస్టులకు టెండర్లు దాఖలు చేసుకొనగలరు.

షెడ్యూలు

వ.నెం.	పనివివరం	ధరావత్తు
1.	మెయిన్ విలేజి నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ నిర్వహణ కం ఎలక్ట్రీషియన్ పనికి	రూ.1000/-
2.	దళితవాడ నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీం నిర్వహణ	రూ.1000/-
3.	మాదాసువారిపాలెం నందు పిడబ్ల్యు.ఎస్.స్కీం నిర్వహణ	రూ.1000/-
4.	క్రిస్టియన్‌పేట నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ నిర్వహణ కం ఎలక్ట్రీషియన్ పనికి	రూ.1000/-
5.	పి.డబ్ల్యు.ఎస్ పైపులైనుల ఫిట్టర్ పనికి	రూ.1000/-
6.	స్వీపరు పనికి (మగవారు-6 గురు) (ఆడవారు- 6 గురు) ఒక్కొక్కరికి	రూ.1000/-
7.	మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణ పనికి	రూ.1000/-
8.	ట్రాక్టర్ డ్రైవర్ పనికి (ట్రాక్టర్+ట్రక్ లైసెన్సు కలవారు మాత్రమే)	రూ.1000/-

గమనిక :-
1) గతంలో పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు ఇవ్వబడును.
3) టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామపంచాయతీ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.
4) టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండర్లు రద్దు చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు.
5) వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడవు.

(సం॥) చోరగుడి సురేష్‌కుమార్
సర్పంచ్
గ్రామపంచాయితీ కోలవెన్ను,
కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా

(సం॥) ఓగిరాల తిరుమల వెంకటరత్నం
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ కోలవెన్ను,
కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా

CHANGE OF NAME

I, MAHILI YAMINI (Old Name), Resident of H.No. 6-59, Kanturu, Krishna District, AP-521164. My Name has been changed to **MAHALI YAMINI (New Name),** Here after my name is known as **MAHALI YAMINI.**

సర్టిఫికెట్ పోయినది

సుమారుగా వారం రోజుల క్రితం నేను ఉయ్యూరు నగరపంచాయితీ పరిధిలోగల కాటూరు రోడ్డు నందు నా ఒరిజినల్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ నెం. **1905225869** (పూర్తి చేసిన సంవత్సరము మార్చి 2019) జిరాక్స్ తీసుకుని నా స్వగ్రామమైన కాటూరు వెళ్ళుటకు ఉయ్యూరు మెయిన్ రోడ్డు నందు కాటూరు వెళ్ళే బస్సు కొరకు ఎదురు చూస్తున్న సమయములో నా ఒరిజినల్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ పోయినది. నా ఒరిజినల్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ కొరకు నేను చాలా మందిని విచారించాను మరియు ఎంతో వెతికాను అయినను దొరకనందున ఉయ్యూరు టౌన్ పోలీస్ స్టేషన్ వారి కార్యాలయపు అధికారుల వారిని నా ఒరిజినల్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ వెతికించి ఇప్పించగలరని కోరుచున్నాను. ఎవరికైనాదొరికిన యెడల క్రింది అడ్రస్ కు తెలియ జేయ గలరు.

గుజ్జుల ప్రశాంత్ S/o వెంకట సురేష్ బాబు.
డోర్ నెంబర్.8-79. వినాయక స్వామి దగ్గర.
కాటూరు. ఉయ్యూరు మండలం.కృష్ణా జిల్లా.

In the court of the III Addl. Civil Judge, (Junior Division) at Vijayawada
E.P. No. 34/2017 in O.S. No. 2351/2005

Between :
Shriram Chits Pvt. Ltd.,
Governorpet Branch, Vijayawada...DHR
Vs
M.Hemanth Kumar & Others .... JDRs

To,

JDR No.2 : M.Venkata Prasad, S/o Seshaiah, Hindu, aged about 35 years, Box boy and PF A/c no. 09682168, CCC/DSL/BZA, SC Railways, Vijayawada.

JDR No.3 : V.Venkata Ramana, S/o chalam, Hindu, aged about 40 years, Box Boy, PF A/c No. 09673659, CCC/DSL/BZA, SC Railways, Vijayawada.

JDR No.4: K.Mariya Das, S/o Asservadam, Christian, aged about 34 years, RPC, PF No. 09680020 CCC/DSL/BZA, SC Railways, Vijayawada.

పై నెంబరు ఇ.పి.లో DHR Company వారు JDR 2 to 4 పై డిక్రీ బాకీని ఖర్చులతో రాబట్టు కొనుటకు U/Or R21, R22 CPC ప్రకారం దాఖలు చేయగా అందుపై ఇ.పి.లో 2 to 4 JDR కు U/Or R21, R22 CPC ప్రకారం నోటీసు నిమిత్తం 28-3-2024 శ్రీ కోర్టువారు వాయిదాగా వేసి యున్నారు. కావున ఆరోజు ఉదయం 10-30 గం.లకు పైకోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టువారి వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 28-3-2024

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

వేమూరి రవిశంకర్,
అడ్వకేట్, విజయవాడ-2.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
A.S. No. 193/2012

Between :
Gopisetty Veera Venkaiah .... Appellant
And
Katragadda Lakshmi Kanthamma (died) and others . .... Respondents

To,

R3 : Yalamandala Rajyalakshmi, W/o Rammohana Rao, C/o Katragadda Venkateswara Rao, R/o D.No. 11-87, Ballemvari Street, Prasadam padu, Vijayawada Rural.

R4 : Katragadda Bujji, D/o Late Nancharaiah, C/o Katragadda Venkateswara Rao, R/o D.No. 11-87, Ballemvari Street, Prasadam padu, Vijayawada Rural.

R5 : Jarugu Nagamani, W/o Prasad, R/o D.No. 11-87, Ballemvari Street, Prasadam padu, Vijayawada Rural.

పై నెంబరు అప్పీలులో ది. 16-4-2024వ తేదీకి రెస్పాండెంట్లు అయిన 3వ, 4వ, 5వ రెస్పాండెంట్లు హాజరు కొరకు వాయిదా అయివున్నది. కావున పై అప్పీలులోని 3వ, 4వ, 5వ రెస్పాండెంట్లు ది. 16-4-2024 తేదీ ఉదయం 10-30 గం.లకు పై తెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరవవలసినదిగా తెలియ పరచడమైనది. లేనిచో మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని ఇందుమూలంగా తెలియపరచటమైనది.

విజయవాడ
ది.18-3-2024

శ్రీ పి.సూర్యనారాయణ,
జి.శ్రీదేవి,
అడ్వకేట్స్, విజయవాడ.

గ్రామపంచాయతీ కార్యాలయం, ఎదురుమొండి

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 **తేది : 18-3-2024**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, ఎదురుమొండి గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 23-03-2024వ తేదీ మధ్యాహ్నం 02.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 03.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనుల నిర్వహణ	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనులు నిర్వహణ	- డిటో-	- డిటో-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ కన్నా సుధాకీర్తన
సర్పంచ్
గ్రామపంచాయతీ,ఎదురుమొండి

సం॥ కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ఎదురుమొండి

గ్రామపంచాయతీ కార్యాలయం, ఏటిమొగ

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 **తేది : 18-3-2024**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, ఏటిమొగ గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2024-25 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 23-03-2024వ తేదీ ఉదయం 10.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ పనిచేయుటకు ఒక వ్యక్తి	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనులు నిర్వహణ	-డిటో-	-డిటో-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ నాయుడు ఉమాదేవి
సర్పంచ్
గ్రామపంచాయతీ, ఏటిమొగ

సం॥ కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ఏటిమొగ

గ్రామపంచాయతీ కార్యాలయం, గుల్లలమోద

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 **తేది : 18-3-2024**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, గుల్లలమోద గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2024-25 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 22-03-2024వ తేదీ ఉదయం 10.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనుల నిర్వహణ	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ మేడా బసవమ్మ
సర్పంచ్
గ్రామపంచాయతీ, గుల్లలమోద

సం॥ కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, గుల్లలమోద

గ్రామపంచాయతీ కార్యాలయం, పెదకమ్మవారిపాలెం

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 **తేది : 18-3-2024**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, పెదకమ్మవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2024-25 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 22-03-2024వ తేదీ ఉదయం 11.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 01.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనుల నిర్వహణ	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ తలశిల అర్జునరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, పెదకమ్మవారిపాలెం

సం॥ కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పెదకమ్మవారిపాలెం

ధాన్యం డబ్బుల కోసం రైతుల ఎదురుచూపు

ఘంటసాలలో రూ.26.22 కోట్ల బకాయిలు



లోడింగ్ చేసిన ధాన్యం

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలో జనవరి నుంచి ఆర్‌బికెల ద్వారా మిల్లులకు తరలించిన ధాన్యానికి ఇప్పటివరకు డబ్బులు జమ కాకపోవడంతో రైతుల ఎదురుచూపులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆరుగాలం కష్టించి పండించిన రైతులకు మిగిలిదే అంతంతమాత్రంగా ఉన్న రోజులివి. రెండవ పంటలో వచ్చే లాభం కోసమే ఎదురుచూసే రైతన్నలకు మొదటి పంట డబ్బులు రాక తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మండలంలోని చాలా గ్రామాలకు చెందిన రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. నగదు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పే నాథుడే లేదని రైతులు వాపోతున్నారు. ఘంటసాల మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు ధాన్యాన్ని విక్రయించారు. జనవరి 21 తర్వాత నుంచి రైతులకు రూ.26.22 కోట్ల వరకు బకాయిలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. ఈ క్రమంలో కూలీలకు సైతం అప్పులు తెచ్చి చెల్లింపులు చేశామని, వ్యవసాయం చూస్తే దండగ అన్న రీతిలో ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగా గత రెండేళ్ల నుంచి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీ కారణంగా ధాన్యాన్ని సచివాలయాల ద్వారా రైసు మిల్లర్లకు అమ్ముకుని నష్టపోతున్నామని వాపోతున్నారు. గతేడాది ఆఫ్లైన్లో తీసుకుని నగదు చెల్లింపులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని వాపోయారు. సచివాలయాల్లో ఉన్న మిషన్ల ద్వారా తేమ శాతం ప్రకారం మిల్లర్లు తీసుకోరని, వారి వద్ద ఉన్న తేమ శాతం మిషన్ల ద్వారా చూసి కోత విధించి మాకు అన్యాయం చేస్తున్నారని వాపోతున్నారు. అయినా ఓర్చుకుని వ్యవసాయం చేస్తుంటే రెండు నెలలు అవుతున్నా నేటికీ నగదు చెల్లింపులు చేయకపోవటంతో అప్పులు తెచ్చి వ్యవసాయం చేసి కౌలు రైతులు, సన్న, చిన్నకారు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కనీసం జిల్లా స్థాయి అధికారులైనా స్పందించి నగదు చెల్లింపులు చేపట్టాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అప్పుల భారంతో ఆర్థికంగా చితికిపోతున్న తరుణంలో ప్రభుత్వం మమ్మల్ని ఇలా ఇబ్బందులకు గురి చేయటం సరైన పద్ధతి కాదని పేర్కొంటున్నారు.

ఇంగ్లీషు పరీక్షకు 578 మంది హాజరు

ప్రజాశక్తి-అవనిగడ్డ: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా అవనిగడ్డలో మంగళవారం రెండో రోజు ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తం మూడు సెంటర్లలో 578 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు నిర్వహించారు.



మైఖేల్‌కు సత్కారం

ప్రజాశక్తి-గుడివాడ: ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయకులుగా ఉండాలని 41వ గురు పట్టాభిషేకాన్ని జరుపుకున్న ఫాదరు గుజ్జుల మైఖేల్ అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరు రోడ్డులోని మౌంట్‌కార్మెల్ (ఆర్‌సిఎం) దేవాలయంలో ఫాదర్ గుజ్జుల మైఖేల్ 41వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా సహాయ గురువు డి.జాన్‌హరిష్, సిపియార్ సిస్టర్ ఆమె బృందం ఘనంగా సత్కరించారు. తొలుత కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియంజోషి ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులు, పలువురు భక్తులు ఫాదర్‌లను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు రెబ్బా బాలరాజు, వి.జీవరత్నం, ఇంటి స్వామిదాసు, ఉపదేశకులు దార సబాస్టీన్, కీస్తురాజు, భాస్కర్, ఆంతోని పాల్గొన్నారు.

కరకట్ట వెంట చెట్లు నరికివేత

ప్రజాశక్తి-మోపిదేవి: కరకట్ట రహదారి వెంబడి ప్రయాణించే ప్రయాణికులు, రైతులు, ఆయా గ్రామాల ప్రజలకు చల్లటి నీడనిస్తున్న చెట్లను ... మండు వేసవిలో నరికి వేస్తుండటంపై ప్రజలు ఇదేమి దుశ్చర్య ... అంటూ పెదవి విరుస్తున్నారు. గత కొద్ది సంవత్సరాల క్రితం కరకట్ట రహదారి నూతనముగా ఏర్పాటు చేసిన సమయంలో అటవీశాఖకు చెందిన ఓ మహిళ అధికారి ఎన్నో ఆర్థిక వ్యయ ప్రయాసలు కోర్చి మొక్కలు నాటి, వాటి పోషణ బాధ్యత తీసుకోగా ...ప్రస్తుతం మొక్కల పెంపకానికి ఏ విధమైన సంబంధంలేని అధికారులు దట్టంగా పెరిగి ఎంతోమంది ప్రజలకు నీడనిస్తున్న చెట్లను నరికి వేస్తుండటంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొక్కలను పెంచి పోషించాల్సిన అధికారులే ఈ విధమైన దశ్చర్యలకు పాల్పడుతున్నారా... లేక బయట మార్కెట్లో పేపర్ మిల్లు నుంచి కర్రకు విపరీతమైన డిమాండ్ ఉండడంతో అక్రమార్కులు ఎవరైనా అక్రమంగా నరుకుతున్నారా... అంటూ



ప్రజలు తీవ్ర ఆరోపణలు లేవనెత్తుతున్నారు. కరకట్ట రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను నరికి వేస్తుంటే... పర్యవేక్షించాల్సిన అధికారులు ఏమి చేస్తున్నారు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలంలో నీడనిచ్చే చెట్లు నరికి వేయటాన్ని నిలుపుదల చేసి, అనుమతులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు..

మైనార్టీల అభివృద్ధికి కృషి : రాము



మాట్లాడుతున్న వెనిగళ్ల రాము

ప్రజాశక్తి-గుడివాడ రూరల్: ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని నియోజకవర్గం ఇన్చార్జి వెనిగళ్ళ రాము పేర్కొన్నారు. మంగళవారం రాత్రి గుడివాడ మండలం మల్లయ్యపాలెం పంచాయతీ పరిధి అలంకృత ఫంక్షన్ హాల్‌లో ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ముస్లింలు అన్ని రంగాల్లోనూ విద్య లేకపోవడం వల్ల వెనకబడ్డారని వారిని విద్యాధికులను చేసేలా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో తన కషి చేస్తానన్నారు. ముస్లింల కోరిన ప్రతి వాగ్దానాన్ని తన నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. తెదేపా పోలిట్ బ్యూరో సభ్యుడు మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ముస్లిములు ప్రతి ఒక్కరు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, జనసేన నియోజకవర్గం ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి పట్టణ అధ్యక్షుడు దింటియాల రాంబాబు, మండల అధ్యక్షుడు వాసే మురళి తదితరులు పాల్గొన్నారు

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కేసులు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు అందరూ కృషి చేయాలని, లింగ వివక్ష చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అదికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ ఛాంబర్ నందు గౌరవ కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ గారి అధ్యక్షతన పీసీ పీఎన్డీటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన), డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ (డీఎల్ ఎంఎంఏఏ) జిల్లా స్థాయి కమిటీ సమావేశంను వైద్య ఆరోగ్యశాఖ, న్యాయశాఖ , పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లింగ నిష్పత్తిలో అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహించేవారిపై చట్టపరమైన శిక్షలు అమలు చేయాలన్నారు.ప్రైవేట్ ఆస్పత్రుల్లో, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రైవేటు ఆస్ప త్రుల్లో డెలివరీ అయిన పిల్లల బర్త్ సర్టిఫికెట్ వారి తల్లిదండ్రులకు త్వరగా అందించేలా చూడాలన్నారు. జిల్లాలో ఆరోగ్యకరమైన లింగ నిష్పత్తిని తీసుకురావాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అబార్షన్లపై ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమాచారాన్ని సేకరించాలన్నారు. బాల్య వివాహాలపై నిఘా ఉంచాలన్నారు. ఇందుకోసం మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్తలు ,ఏఎన్ఎం సమన్వయంతో పని చేయాలన్నారు. పీసీ పీఎన్డీటీ యాక్ట్ పై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వామ్యులై పనిచేయాలని ఆయన వారికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో నూతనంగా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ఏర్పాటు చేయుటకు ఆరు స్కానింగ్ కేంద్రాలకు, ఆరు స్కానింగ్ కేంద్రాల రెన్యువల్‌కు, నాలుగు స్కానింగ్ కేంద్రాల మాడిఫికేషన్లకు, కొత్తగా ఏర్పాటు చేయ తలపెట్టిన 3 సహాయ పునరుత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎస్ చిన్నబాబు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ , జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ జి. గీతా బాయ్, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ కుమారి, శివ సాంబిరెడ్డి ఆరోగ్య విద్యా విస్తరణాధికారి, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేంద్ర, మానిటరింగ్ కన్సల్టెంట్ పీ మస్తానమ్మ, ఎన్జీవో కరెడ్ల సుశీల, డీఈఓ శివసుధ తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఆయుధాలను వెనక్కి తీసుకుంటాం : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో కృష్ణాజిల్లా వ్యాప్తంగా లైసెన్స్ తుపాకులు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, ప్రముఖుల నుంచి పోలీస్ శాఖ ఆయుధాలను వెనక్కి తీసుకుంటోందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీతో అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మీడియా కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా స్వేచ్ఛగా నిర్వహించేందు కోసం శాంతిభద్రతలను కాపాడుటలో భాగంగా ప్రస్తుతం లైసెన్సు కలిగిన తుపాకులను స్వాధీనం చేసుకుంటున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయుధాలు కలిగిన వారికి నోటీసులు ఇచ్చి వారి ఆయుధాలను డిపాజిట్ చేయిస్తున్నామని చెప్పారు. వారిలో ప్రస్తుతం వారి ప్రాణానికి ముప్పు ఉందా లేదా అనే కోణంలో కూడా పోలీసులు ఆరా తీసి ఎలాంటి ముప్పు లేకుంటే లైసెన్సులను రద్దు చేసే ప్రక్రియను స్క్రీనింగ్ కమిటీ పరిశీలిస్తుందన్నారు. జిల్లాలో 160 మంది లైసెన్స్ తుపాకులు తీసుకున్న వారు ఉన్నారని, అందులో అత్యధికంగా రాజకీయ పార్టీలకు చెందిన వారు, వ్యాపారులు ఉన్నారని చెప్పారు. దాదాపుగా ఇప్పటికే 132 మంది పోలీసు స్టేషన్లలో డిపాజిట్ చేశారన్నారు. ఇంకా 28 తుపాకులు డిపాజిట్ చేయాల్సి ఉందని, వాటిని కమిటీ పరిశీలించి స్వాధీనం చేసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి కిషోర్ పాల్గొన్నారు.

టిడిపితోనే గ్రామీణాభివృద్ధి : రంగామణి


ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరిగిందని సర్పంచ్ కసుకుర్తి రంగామణి అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెంలో మంగళవారం ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావులతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్రామంలోని టీడీపీ నాయకులు అభివద్ధి నిరోధకులుగా మారారంటూ



పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కసుకుర్తి శ్రీనివాసరావు చేసిన విమర్శను తీవ్రంగా ఖండించారు. టీడీపీ అధికారంలో ఉన్న 2014 నుండి 2019 వరకూ రూ.5 కోట్ల వ్యయంతో అభివృద్ధి జరిగిందని కళ్లకు కనబడుతున్నా టీడీపీపై విమర్శలు చేయడం తగదన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలం సుల్తానగరంలో టీడీపీ నుండి సుమారు 30 కుటుంబాలకు చెందిన వారు మంగళవారం వైసిపిలో చేరారు. వీరందరికీ పేర్ని కృష్ణమూర్తి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ



కార్యక్రమంలో రూరల్ కన్వీనర్లు శొంఠి ఫరీద్, వాలిశెట్టి రవి శంకర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు, వైసీపీ రూరల్ నాయకులు లంకే వెంకటేశ్వరరావు, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బొర్రా విఠల్, మాజీ డిప్యూటీ మేయర్ లంక సూరిబాబు, చిటికిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ రూ.5 వేలు : శిష్టా

ప్రజాశక్తి-గుడివాడ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద కుటుంబాలకు నెలకు ఇందిరమ్మ ఆభయహస్తం కింద రూ.5 వేలు అకౌంట్‌లో వేస్తామని కాంగ్రెస్ పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి శిష్టా దత్తత్రేయులు అన్నారు. మంగళవారం స్థానిక బేతవోలులోని ఇందిరనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డాది రాజేష్, తుమ్మల కాళీ, మహమ్మద్ ఆలీ, కసిరెడ్డి సత్యవతి, వడ్డాది శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు కావ్య



ప్రజాశక్తి- నందిగామ : నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాలకు చెందిన తృతీయ బిఎస్సి విద్యార్థిని పిల్లి కావ్య కృష్ణా విశ్వవిద్యాలయం బాల్ బాడ్మింటన్ జట్టుకు ఎంపికైంది. ఈనెల 21 నుండి 24 వరకు తమిళనాడులోని అన్నా యూనివర్సిటీ దిండిగల్‌లో నిర్వహించే అఖిలభారత అంతర విశ్వవిద్యాలయాల స్త్రీల బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికైందని కళాశాల వ్యాయామ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లి కావ్యను కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు యర్రం రెడ్డి బాబూరావు, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ వాసిరెడ్డి గోపాలకష్ణమూర్తి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయప్ప, కళాశాల గేమ్స్ కమిటీ సభ్యులు, పిల్లి కావ్యను అభినందించారు.

బాలికా సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల దత్త గ్రామమైన కనిమేర్ల తం డాలో నిర్వహి స్తున్న స్పెషల్ క్యాంపు లో భాగంగా మంగళ వారం బాలికా సంరక్షణ అందరి బాధ్యత అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సహిలి గర్ల్స్ క్లబ్ మెంటర్ డాక్టర్ కె.రాణి రుద్రమ మాట్లాడుతూ బాలికా సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాలికలు, మహిళలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, దిశ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు నూతన పరిచయాలతో జాగ్రత్తగా ఉండాలని ఆపదలో ఉంటే 1098, 100, 181 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.శివ హరిప్రసాద్, ఉమామహేశ్వర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

టీచర్ల నుండి డబ్బుల వసూళ్లు ఆపాలి

యుటిఎఫ్ జిల్లా శాఖ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : టి.డి.యస్ పేరుతో టీచర్ల వద్ద నుండి డి.డి.ఓలు డబ్బులు వసూలు ఆపాలని కోరుతూ యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావుకు మంగళవారం డిఇఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఏ.సుందరయ్య ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ కార్పొరేషన్, జిల్లాలోని కొందరు డిడిఒలు, టిడిఎస్ నిమిత్తం టీచర్ల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని వెంటనే ఆపాలని కోరారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధ్యాయుల జీతాల నుండి ఆదాయ పన్ను నిమిత్తం రికవరీ చేసిన సొమ్ము టిడిఎస్ పోర్టల్‌లో ఆదాయపన్ను శాఖకు కార్వర్టర్ వారీగా జమ చేసే బాధ్యత డిడివోలది అన్నారు. కాని జిల్లాలో గల డిడిఒలు ఉపాధ్యాయుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ముఖ్యంగా విజయవాడ కార్పొరేషన్‌నుండి పలు ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలో గల కొందరు మండల విద్యాశాఖాధికారులు కూడా ఆదాయపన్ను నిమిత్తం డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు కూడా ఫిర్యాదులు వచ్చాయన్నారు. వసూళ్లను ఆపాలని ఆదేశించాలని డిఇఒను కోరినట్లు తెలిపారు.



'పది' పరీక్షా కేంద్రాల్లో సిపి తనిఖీ



ప్రజాశక్తి - విజయవాడ : ఎస్.ఎస్.సి. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడానికి జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందని నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా అన్నారు. నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా విజయవాడ నగరంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని సి.వి.ఆర్.ఎం.సి. హైస్కూల్, కర్నాటి రామ్మోహన్‌రావు హైస్కూల్, మాచవరం పోలీస్ స్టేషన్ పరిదిలోని బోయపాటి శివరామయ్య హై స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ లను ఆకస్మికంగా మంగళవారం తనిఖీ నిర్వహించి పోలీస్ అధికారులకు, పరీక్షా కేంద్రాల అధికారులకు పలు సూచనలు సలహాలిచ్చారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరిక్షా కేంద్రాల వద్ద పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడానికి పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఎన్.టి.ఆర్.జిల్లా వ్యాప్తంగా 178 పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఐ.పి.ఎస్. స్థాయి అధికారులు పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : సాధారణ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.ఢిల్లీ రావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.స్థానిక కలెక్టరేట్లో మంగళవారం ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఢిల్లీరావు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతవుందో రాజకీయ పార్టీల నుండి కూడా అంతే సహకారం అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న వ్యక్తులకు సంబందించిన ఫోటోలను, ఫ్లెక్సీలను అన్ని కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా ఎన్నికల నిబంధనల మేరకు తొలగించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు ఎన్నికల విధుల నిర్వహణకు ఎటువంటి కొరత లేకుండా సిబ్బందిని సంసిద్ధం



పలు పార్టీల నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

చేయడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు, బ్యానర్లు తొలగించడంతో పాటు.. ప్రయివేటు కార్యాలయాల్లో, ప్రాంతాల్లో ఫ్లెక్సీ/పోస్టర్లను/బ్యానర్లను తొలగించే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలోనున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదన్నారు. సభలు, సమావేశాలు, వాహనాలు అన్నింటికీ ముందస్తు అనుమతి పొందాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, డిఆర్ఓ వి. శ్రీనివాసరావు, సెక్షన్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

21న ఇన్‌కెండో-2కె24 మెగా ఈవెంట్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పిబి సిద్ధార్థ డిగ్రీ కళాశాలలోని కామర్స్ విభాగం ఆధ్వర్యంలో గడిచిన 15 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఇన్‌కెండో-2కె24 మెగా ఈవెంట్‌ను ఈ నెల 21న సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం ఉదయం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌కెండో-2కె24 మెగా ఈ వెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేకా రమేష్ మాట్లాడుతూ, ఇన్‌కెండో ఈవెంట్‌లో భాగంగా కామర్స్ విద్యార్థులకు క్విజ్, దళాల్ స్ట్రీట్, ఫైనాన్షియల్ ఎనలిస్ట్, డిబెట్, యాడ్ మేకింగ్, డ్యాన్స్, మిస్టర్ అండ్ మిస్ ఇన్‌కెండో, ఇన్‌కెండో ప్రీమియర్ లీగ్ వంటి తొమ్మిది అంశాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈవెంట్‌కు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి 300కిపైగా అభ్యర్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఈ వెంట్‌కు ముఖ్య అతిథిగా ఆదాయపన్ను శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ టి.సవీష్ వర్మ ఐఆర్ఎస్ పాల్గొంటారని తెలిపారు. మీడియా సమావేశంలో కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి.జంపాలా, డైరెక్టర్ వేమూరి బాబూరావు, కామర్స్ విభాగాధిపతి కోనా నారాయణరావు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ నిర్వాహకులు పి.సుభాకర్, ధర్మేంద్ర, ఫణికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వాణి వినిపించేందుకు సిపిఎంను గెలిపించాలి: బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : పేదల కాలువగట్ల ఇళ్లు ఉండాలన్నా...పట్టాలు మంజూరు కావాలన్నా సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. గుణదలలోని మురళీనగర్ కట్టపై మంగళవారం సాయంత్రం సిపిఎం ఎన్నికల ప్రచారం జరిగింది. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, ప్రజల వద్ద నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ సిపిఎం ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. .కాలువగట్లమీద ఉన్న ఇళ్లను తొలగించాలని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం, గతంలో ఉన్న టిడిపి ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు చేశాయని, సిపిఎం, కమ్యూనిస్టులు, స్థానిక ప్రజలు చేసిన పోరాటాల కారణంగా ఆగాయని అన్నారు. సిపిఎం నేతలను అరెస్టులు చేసి, కేసులు కూడా బనాయించడం జరిగిందన్నారు. వాటన్నింటికీ భయపడిపోకుండా నికరంగా పేదల కోసం ఉద్యమించామన్నారు. కాలువకట్ట వాసులకు పట్టాలు మంజూరు చేయాలని, అద్దెకుంటున్న వారికి ఇళ్ల స్థలాలు మంజూరు



కరపత్రం అందజేస్తున్న బాబూరావు

చేయాలని కోరారు. గత 15 ఏళ్ల నుంచి గుణదల ఫ్లైఓవర్ మొండిగోడలకే పరిమితం అయిందని అన్నారు. మూడు ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు మారినా ఫ్లైఓవర్ నిర్మాణాన్ని వైసిపి, టిడిపి పూర్తి చేయలేకపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కోటా కళ్యాణ్, నాయకులు ఎన్‌సిహెచ్ సుప్రజ, టి ప్రవీణ్, ఎం అజయ్, షకీలా, డి రమణ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారిగా రాజు

ప్రజాశక్తి-విజయవాడ : ఏలూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ బదిలీలలో భాగంగా జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారిగా టి.ఇ.ఎం. రాజు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేట్టారు. నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలంయలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

24న గ్రీన్ స్కూల్లో జిల్లా స్థాయి చెస్ పోటీలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన గ్రీన్ స్కూల్‌లో జిల్లా స్థాయి చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్ఆర్ చెస్ కోచింగ్ అకాడమి అధ్యక్షులు జె.సౌజన్య తెలిపారు. పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ఈ పోటీలకు జిల్లాలోని క్రీడాకారులు ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు. ఇందులో ప్రతిభావంతులైన క్రీడాకారులను 13 మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వీరు ఈ నెల 31న రాజమండ్రిలో జరుగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు కచ్చితంగా ఎపి చెస్ డాట్ ఒఆర్‌జి వెబ్‌సైట్‌లో మాత్రమే శనివారం సాయంత్రం 5 గంటల్లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు 9700 775 220 లేదా 9247 153 387 ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

స్కాలర్‌షిప్ పరీక్ష

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఐఐటిలో అత్యుత్తమ శిక్షణ అందిస్తున్న ఫిట్జీ కళాశాల ద్రోణాచార్య -2 పేరుతో స్కాలర్‌షిప్ టెస్టు నిర్వహిస్తున్నట్లు ఫిట్జీ సెంటర్ మేనేజర్ కె.రాజశేఖర్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ పరీక్ష ఏప్రిల్ 7న జరుగుతుందని ఆరు నుండి 12వ తరగతుల విద్యార్థులు పరీక్షకు అర్హులని తెలిపారు. 6, 7, 8 తరగతులకు వెళ్లే విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.750లు కాగా, ఆపై తరగతులకు రూ.1500 లుగా నిర్ణయించినట్లు తెలిపారు. విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఫీజుపై 99 శాతం వరకు ఫీజు మినహాయింపు రూపంలో ప్రోత్సాహకాలు కూడా పొందొచ్చని తెలిపారు. ఏప్రిల్ 5 నమోదుకు చివరి తేదీ అని తెలిపారు. నగరం లోని ఫిట్జీ సెంటర్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని అన్నారు.

బ్రిటానియా సరికొత్త క్యాంపెయిన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ బిస్కెట్ బ్రాండ్ బ్రిటానియా సరికొత్త క్యాంపెయిన్‌తో కొత్త రుచులను అందిస్తుందని సంస్థ ఏరియా మేనేజర్ కె.ఎం.ఎస్.రాజు తెలిపారు. కొత్త ఉత్పత్తులను పరిచయం చేస్తూనే ప్రతి ఒక్కరికీ క్రీడల పట్ల ముఖ్యంగా క్రికెట్ పట్ల ఆసక్తి కలిగించే దిశగా కొత్త క్యాంపెయిన్‌ను రూపొందించారన్నారు. హభంగ్రీ ఫర్ గోల్డ్ సంస్థతో కలిసి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.